www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శనివారం 7, ఫిబ్రవరి 2026 పేజీలు:4

## ప్రచార హోరు.. కాంగ్రెస్ జోరు

- 21వ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థి ధనలక్ష్మి ఇంటింటి ప్రచారం
- హారతులు పట్టి ఆశీర్వదిస్తున్న మహిళలు

2



# పనిచేసే పార్టీకే పట్టం..!




- తొర్రూర్ ఓటర్ల రూటే సపరేట్
- హోరెత్తుతున్న ఎన్నికల ప్రచారం
- ఇక మిగిలింది నాలుగు రోజులే..
- వార్డుల్లో నాయకుల సందడే సందడి..

పాలకుర్తి,
(నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 6:

మునిసిపల్ ఎన్నికల పోలింగ్‌కు సమయం దగ్గరపడుతున్న కొద్దీ ప్రచారం హోరెత్తుతోంది. అభ్యర్థులు గెలుపు కోసం ఓటర్లను ఆకర్శించడానికి రకరకాల ఎత్తులు ప్రదర్శిస్తున్నారు. మైకులు, కళాకారుల ఆట పాటలతో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఈ నెల ౧౧న పోలింగ్ జరగనుంది. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్,పార్టీలలో ప్రధాన పోటి నెలకొంది. మిగతా 2లో..





## పుర పీఠమా..? వర్గాల పోరా?

- కాంగ్రెస్ అభ్యర్థుల కాళ్లల్లో కట్టెలు
- కాంగ్రెస్‌లో తప్పని రెబెల్స్ తంటా
- రెబెల్స్‌ను బుజ్జగించేందుకు పనిచేయని కో-ఆర్డినేషన్ కమిటీ

వనపర్తి ప్రతినిధి,
(నేటి ఫోకస్‌న్యూస్/జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి)-ఫిబ్రవరి 6:

వనపర్తి మునిసిపల్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ చేజిక్కించుకుంటుందని ప్రజాప్రతినిధులు విశ్వసిస్తున్నప్ప టికీ క్షేత్రస్థాయిలో వర్గపోరుతో మునిసి పల్ పీఠం చేజారే అవకాశాలు కనిపి స్తున్నాయి. వనపర్తి ము నిసిపల్ పీఠంపై ఆశలు పెట్టుకున్న పలువు రు నాయకులు తాము ఆశించిన వారికే చైర్మన్ మిగతా 2లో..



## మాధవి అంటే మాట తప్పదు.. మడమ తిప్పదు

- ప్రజల సంక్షేమమే తమ ధ్యేయం
- 33వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఎస్ఎల్ఎన్ మాధవి రమేష్

వనపర్తి ప్రతినిధి,
(నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 6:

మాధవి అంటే మాట తప్పదు.. మడమ తిప్పదని 33వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి ఎస్ఎల్ఎన్ మాధవి రమేష్ అన్నారు. మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆమె తన భర్త ఎస్ఎల్ఎన్ రమేష్ నేతృత్వంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిగతా 2లో..



నేటి ఫోకస్ న్యూస్

# పనిచేసే పార్టీకే పట్టం..!

(మొదటి పేజీ తరువాయి)

తొర్రూర్ మున్సిపాలిటీ ఓటర్లు విచక్షన పరులు. గత పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ తొర్రూర్ మున్సిపాలి టీకి చేసి అభివద్ధి ఏమిటీ?.ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివద్ధి ఏవిధంగా ఉందని బేరీజు చేసుకొని ఓటువేస్తారనే అభిప్రాయం వ్యక్తమవుతుంది. దీనికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభత్వం చేస్తున్న పలు అభివద్ధి కార్యక్రమాలు తామే చేసినామని, బీఆర్ఎస్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఫోటో మధ్యలో పెట్టి చుట్లు అభికార్యక్రమాల చిత్రాలు వేసి పోస్టర్లు వేయ డంతో ఓటర్లతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతోంది. చేయని పనులు చేసినట్లు చెప్పుకోవడం ఆ పార్టీ దీ వాలుకోరు తనానికి నిదర్శమని, ఎవరు ఏమి చేశా రో ప్రజలకు తెలుసునని,వారు చేసే పనుల మీదనే గెలుపు ఓటములు ఉంటాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. నిత్యం జనంతో ఉండి, వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేసే నాయకులకు ఈ ఎన్ని కల్లో పట్టం కట్టాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వి నిరెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ హనుమాండ్ల ఝూన్సీరెడ్డిలు ఓటర్లను కోరుకు న్నారు. యువత, మహిళలు, చిరువ్యాపారులు, మధ్య తరగతి వర్గాలు, ఉద్యోగుల్లో పార్టీకి ఆదరణ వచ్చిందని పేర్కొంటున్నారు. అన్నిరకాల మౌలిక సదుపాయాలు అందించించామని, ఆ ఎజెండాను ఓటర్ల ముందుకు తీసుకువెళ్తున్నామని ఆ పథకాల ను చూసి ఆదరించి ఓటర్లు కాంగ్రెస్ పార్టీ అభ్య ర్థులకు ఓట్లు వేసి గెలపిస్తారని వారు దీమా వ్యక్తం చేస్తున్నారు.ఇక నాలుగు రోజులు ఉంది కాబట్టే




రాజకీయ సమీకరణలు వేగవంతంగా మారుతు న్నాయి. ఓటర్ల అభిప్రాయా లలో మార్పు వస్తున్నట్లు కనిపిస్తుంది. తొర్రూర్ మున్సిపాలిటీ పీఠంను కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలు ఎత్తులు,పైఎత్తులు వేస్తున్నాయి. గెలుపు కోసం అధికార, ప్రతిపక్షాలు వ్యూహాలు రచిస్తున్నాయి. అయితే ఆ పీఠం ఏ పార్టీకి దక్కనుందోననే చర్చకు తెరలేచింది. నిత్యం జనంతో ఉండి, వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేసే నాయకులకు ఈ ఎన్నికల్లో పట్టం కట్టాలని చర్చ ఓటర్లలో సాగుతుంది.

# పుర పీఠమా.. వర్గాల పోరా?

(మొదటి పేజీ తరువాయి)

పీఠం దక్కాలనే అక్కసుతో సొంత పార్టీలో చైర్మన్ రేసులో వినిపిస్తున్న పలువురు కౌన్సిలర్ అభ్యర్థులను ఓడించేందుకు ఆ పార్టీలో చైర్మన్ పీఠం కోసం ఆశిస్తున్న అభ్యర్థులే ఆటంకాలు సృష్టిస్తుండడం కాంగ్రెస్ లో చర్చనీయాంశంగా మారింది. మునిసిపల్ చైర్మన్ గా ఓ నాయకుడి సతీమణిని ఓడించేందుకు సొంత పార్టీ అభ్యర్థి ప్రయత్నిస్తున్నట్లు ఇం టలిజెన్స్ ద్వారా ఎమ్మెల్యేకు సమాచారం అందడం ఓ సీనియర్ మహిళా నాయకురాలిని ఓడించేందుకు ఎమ్మెల్యేకు అత్యంత సన్నిహితుడుగా ఉన్న మరో నాయకుడు ప్రయత్నిం చడం కాంగ్రెస్‌లో కాక రేపుతోంది. ఇలా కాంగ్రెస్ అభ్యర్థులు చైర్మన్ పీఠం కోసం ఒకరిపై మరొకరు దెబ్బతీసేందుకు ఎత్తులు వేస్తుండడంతో అసలు ఆ వ్యక్తుల గెలుపుకే ఎసరుగా మారింది. ఫలితంగా పుర పీఠం హస్తగతం కాదనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో మొదలైంది.

## తప్పని రెబెల్స్ తంటా

పార్టీకి వ్యతిరేకంగా రెబెల్స్‌గా పోటీ చేసే అభ్యర్థులను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామ ని డిసిసి ఇంతకుముందే ప్రకటించినా, రెబెల్స్ ను బుజ్జగించేందుకు కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేసినా ఎన్నికల ప్రచారానికి మరో మూడు రోజులే సమయం ఉన్నా ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదు. దీంతో కొన్నిచోట్ల రెబెల్స్ అభ్యర్థులు కాంగ్రెస్ అభ్యర్థుల కాళ్ళ కింద కట్టెలు పెడుతూ కుట్రలకు తెరతీస్తున్నారు. ఇండిపెండెంట్ అభ్యర్థులుగా వారికి వచ్చిన గుర్తులు ముద్రించుకొని వాటిపై ఎమ్మెల్యే ఫోటో కూడా ముద్రించి ప్రచారం చేస్తుండడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇదెక్కడి చోద్యమంటూ నివ్వెర పోతున్నారు. మూడు వర్గాలుగా అభ్యర్థులు విడిపోయి బరిలో ఉన్నట్లుగా క్షేత్రస్థాయిలో వ్యవహారం కనిపిస్తోంది. రెబెల్స్ పై డిసిసి ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తుందని భావించినా ఇప్పటివరకు ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడం కాంగ్రెస్‌పై చేయికి ప్రతికూల పరిస్థితులు కనిపిస్తు న్నాయి. మరో ఐదు రోజుల్లో ఎన్నికలు రానుండడంతో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్య క్షులు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి, డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డిలు అభ్యర్థుల తరపు న ఇంటింటి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లు రాబట్టేలా విస్తృత ప్రచారం చేస్తున్నారు. సాయంత్రం వేళ రెండు మూడు వార్డులకు ఒకచోట కార్నర్ మీటింగ్ లు పెట్టి ప్రజలను మరింత చైతన్యవంతం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నప్పటికీ రెబెల్స్ ను ఎందుకు బుజ్జగించడం లేదనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.





# మాధవి అంటే మాట తప్పదు.. మడమ తిప్పదు



(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తనను కౌన్సిలర్ గా గెలిపిస్తే రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డిల సహకారంతో వార్డు అభివృద్ధికి నిరంతరం పనిచేస్తానని హామీ ఇచ్చారు. తన భర్త ఎస్ఎల్ఎన్ రమేష్ కాంగ్రెస్ పార్టీకి 40 ఏళ్లుగా సేవలందిస్తూ ఎప్పుడు ఏ పదవిని ఆశించలేదని చెప్పారు. ఎమ్మెల్యే మేఘ రెడ్డి సహకారంతో నేడు మీ ముందుకు వచ్చామని మీ ఇంటి ఆడపడుచుగా భావించి తనకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వార్డులో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కూరగాయల రవి, లీలావతి జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రచార హోరు.. కాంగ్రెస్ జోరు

- 21వ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థి ధనలక్ష్మి ఇంటింటి ప్రచారం
- హారతులు పట్టి ఆశీర్వదిస్తున్న మహిళలు

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి మున్సిపాలిటీ లోని 21 వ వార్డులో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి ధనలక్ష్మి ప్రచార హోరు.. కాంగ్రెస్ జోరు జబర్దస్త్ గా కనిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీలో అత్యంత గుర్తింపు పొందిన ఆమె కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో ఉండడంతో మహిళలు హారతులు పట్టి ఆశీర్వదిస్తున్నారు.





రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మెగారెడ్డి, డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డి ల సహకారంతో వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 21వ వార్డులో దళితులు, బలహీన వర్గాల ప్రజలు అధికంగా ఉన్నారని వారికి కావలసిన మౌలిక వసతులు కల్పించి ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం తరపున అన్ని సంక్షేమ పథకాలను వారికి అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గంధం కొండయ్య, సీనియర్ నాయకులు జాన్ తదితరులు పాల్గొన్నారు.

# 21 వార్డులో దూసుకుపోతున్న కారు అభ్యర్థి గోరటి శివశంకర్





- ఐక్యమత్యంతో కారు గుర్తును గెలిపించుకుంటామంటున్న వార్డు యువత
- నీకు ఒక్క అవకాశం ఇస్తామంటున్నా 21 వ వార్డు ఓటర్లు
- స్వచ్ఛందంగా ప్రచారాల్లో పాల్గొంటున్న యువత



**కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 06:** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గోరటి శివశంకర్ ఓటర్ల మద్దతుతో దూసుకుపోతున్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన పథకాలతోనే పట్టణాభివృద్ధి సాధ్యమవుతుందని ఐక్యమత్యంతో కారు గుర్తుపై పోటీ చేస్తున్న గోరటి శివశంకర్ ను అధిక మెజార్టీతో గెలిపించుకుంటామంటున్నారు.

శుక్రవారం 21వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి గోరటి శివశంకర్ ను గెలిపించాలంటూ గడపగడప విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో వృద్ధులు, మహిళలు, వితంతువులు నిరుద్యోగ య-ువకుల, మైనార్టీ సోదరుల నుండి విశేష స్పందన కనిపించింది. ఈ సందర్భంగా 21 వ వార్డు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గోరటి శివశంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రెండు సంవత్సరాలు మాయమాటలతో పబ్బం గడిపిందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అధికార పార్టీ, 6 గ్యారంటీలను అమలు చేయకుండా మునిసిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తూ ప్రజల్ని మరొకసారి మోసగించాలని ప్రయత్నిస్తుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలే కాకుండా అడగని సంక్షేమ పథకాలను కూడా ప్రజలకు అందజేసిన ఘనత కల్వకుంట్ల చంద్రశేఖఆర్ రావు కి దక్కుతుందన్నారు. అదేవిధంగా 14 సంవత్సరాలు అలుపెరుగని పోరాటాన్ని నిర్వహించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం వారు గుర్తు చేసుకున్నారు. ఈ లాంటి బిఆర్ఎస్ పార్టీని ప్రజలు మరిచిపోయి కల్లబొల్లి మాటల కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చి, ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రేపు రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని, ప్రజలు విశ్వసిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గతంలో కల్వకుర్తి పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ చేసింది ఏమీ లేదన్నారు. కావున కల్వకుర్తి మున్సిపల్ అభివృద్ధి చెందాలంటే 21వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గోరటి శివశంకర్ ను అధిక మెజార్టీతో గెలిపించు కుంటామని 21వ వార్డు ఓటర్లు కంకణ బద్ధులై ప్రచారంలో దూసుకుపోతున్నారు. మసీదు వద్ద మైనార్టీ సోదరులను 21 వ వార్డు తెరాస అభ్యర్థి గోరటి శివశంకర్ స్థానిక నాయకులతో కలిసి తనకు మద్దతు ప్రకటించాలని ఓటర్లను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సైదులు గౌడ్, టిఆర్ఎస్ నాయకులు రాజు, శ్రీనివాసులు, శ్రీధర్,ముఖ్య నాయకులు మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్వకుర్త్తి మున్సిపాలిటీలో ఊపందుకున్న కాంగ్రెస్ ప్రచారం

### 15,16 వార్డుల్లో ఓట్లు అభ్యర్థించిన కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మతీన్ షరీఫ్



**కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 06:** లికల్వకుర్తి మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు మ-ుమ్మరంగా ప్రచారం నిర్వహించారు.కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఖలీల్ సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మతీన్ షరీఫ్ గారు 15,16 వార్డుల్లో ఇంటింటికి తిరిగి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు పసుల లలిత,కుడుముల అస్మిత చంద్రకాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పసుల రమాకాంత్ రెడ్డి, నాయకులు మాసుల రాజుయాదవ్, చక్రం, విక్కీ, ఖుద్దూస్, బాలగౌడ్,సలాం,అబ్బు,తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీకి ఓటెయ్యండి.. కల్వకుర్తి అభివృద్ధికి సహకరించండి

**కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 06:** కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం 9వ వార్డు చిత్తారి ఎల్లమ్మ 20వ వార్డు చిమ్ముల లలిత ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బలరాం నగర్ కాలనీ ఇంద్రానగర్ కాలనీలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా వార్డుల ఓట్లతో మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు పరుస్తుందని చెప్పారు. అనంతరం ఇంద్రానగర్ కాలనీలో కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి మల్ రెడ్డి రామిరెడ్డి తో కలిసి కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లతో పాటు రేషన్ కార్డులు అందజేసిందని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న 10 ఏళ్లలో ఏనాడు పేద ప్రజల సంక్షేమం పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు కల్వకుర్తి అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఓట్లను అభ్యర్థించారు .కల్వకుర్తిలో నెలకొన్న సమస్యలని నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ పట్టణ అధ్యక్షుడు చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## టిఆర్ఎస్ తోనే పట్టణాభివృద్ధి

### టిఆర్ఎస్ 11,12 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు

**కల్వకుర్తి నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 06:**



టిఆర్ఎస్ తోనే పట్టణాభివృద్ధి సాధ్యమని, గత టిఆర్ఎస్ ప్రభుత్వంలోనే పట్టణాలు అభివృద్ధి పథంలో దూసుకుపోయాయని 11, 12 వ వార్డు టిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులు చింత రవి, రవీందర్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని 11 ,12 వార్డులలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కాలనీ వాసులతో కలిసి పలు పుర వీధులలో ప్రచారం నిర్వహించారు. ఓటర్లు స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొని అండగా ఉండటం ధైర్యంగా ఉండండి అని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు యువత తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర బంద్ జయప్రదం చేయండి

### ఆటో, మోటార్ రవాణా కార్మికుల జేఏసీ

**హైదరాబాద్ ,ఫిబ్రవరి 6(నేటి ఫోకస్ న్యూస్ ):**
బషీర్బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఆటో, మోటార్ రవాణా కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె పోస్టర్‌ను విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రకటించిన బంద్‌ను జయప్రదం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఆటో మీటర్ ఛార్జీల పెంపు, కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు, యాప్ ఆధారిత వాహనాల నియంత్రణ, మోటార్ వాహనాల చట్టం--2019 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రెండు చక్రాల వాహనాల ద్వారా ప్రయాణికుల రవాణాను నిలిపివేయాలని, 15 ఏళ్లు దాటిన వాహనాలకు పాత ఫిట్‌నెస్ విధానం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు వేముల మారయ్య, బి. వెంకటేశం, సత్తిరెడ్డి ప్రవీణ్, రాజేందర్ రెడ్డి, అజయ్ బాబు, డి. శ్రీనివాస్, శివానందం, రామకృష్ణారెడ్డి, దయానంద్ పాల్గొన్నారు.

# నేడు తొర్రూర్‌లో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల ప్రచారం

**నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 06 మచ్చ శ్రావణ్**



తొర్రూర్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా భారీ బహిరంగ సభలు మరియు కార్నర్ మీటింగ్‌లు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఈ పర్యటనలో పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి మరియు టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి కూడా పాల్గొంటారు.

పర్యటన వివరాలు

ఉదయం 08:00 గంటలకు: అంబేద్కర్ చౌరస్తా వద్ద భారీ బహిరంగ సభ.

ఉదయం 09:00 గంటలకు: అన్నారం రోడ్డు చౌరస్తా వద్ద ఎన్నికల ప్రచారం (కార్నర్ మీటింగ్).

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు నిర్వహించే ఈ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నాము అని నాయకులు అన్నారు

# మార్చిలో ప్రారంభానికి సిద్ధమైన సనత్‌నగర్ ఆస్పత్రి

**మంత్రి ఆదేశాలతో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పరిశీలన**

**ఫిబ్రవరి 28లోగా అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశం**

**ఫిబ్రవరి 12 నుంచి విధుల్లోకి 100 మంది వైద్య సిబ్బంది**

**హైదరాబాద్,ఫిబ్రవరి6(నేటి ఫోకస్ న్యూస్):**
సనత్‌నగర్ తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ను మార్చిలో ప్రారంభించేందుకు చేపట్టిన ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. రోడ్లు / భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శుక్రవారం ఆసుపత్రి ప్రాంగణాన్ని విస్తృతంగా పరిశీలించారు. ఇంజనీరింగ్ ప్రతినిధులతో కలిసి అన్ని అంతస్తులలో కొనసాగుతున్న పనులను సమీక్షించారు. ఎమర్జెన్సీ విభాగం, ఆపరేషన్ థియేటర్లు, ఐసీయూలు, సెంట్రల్ స్టెరైల్ సర్వీసెస్ విభాగం సిద్ధతను ప్రత్యేకంగా పరిశీలించారు. ఫిబ్రవరి 28లోగా మిగిలిన అన్ని సివిల్, మౌలిక వసతుల పనులను పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఆసుపత్రి అంతటా సైన్‌బోర్డులు వంటి సహాయక వసతులను ఈ నెలాఖరులోగా సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. ఈపీసీ పరిధిలోని వైద్య పరికరాలన్నీ ఇప్పటికే అమర్చినట్లు కాంట్రాక్టర్ వెల్లడించగా, మొత్తం 540 వైద్య మరియు అనుబంధ పరికరాల కొనుగోలు పక్రియ కొనసాగుతోందని అధికారులు తెలిపారు. ఆసుపత్రి కార్యకలాపాల ప్రారంభానికి ముందుగా పరికరాల పరీక్షలు, ట్రయల్ రన్స్ నిర్వహించేందుకు వైద్య, సాంకేతిక సిబ్బందిని వెంటనే నియమించాలని వైద్య విద్యా డైరెక్టర్‌ను ఆదేశించారు. ఫిబ్రవరి 12 నుంచి 28 మధ్య తొలి దశలో 100 మంది వైద్య, పారా వైద్య మరియు హౌస్‌కీపింగ్ సిబ్బందిని విధుల్లోకి తీసుకురానున్నట్లు అధికారులు తెలిపారు. నెలాఖరుకు పూర్తి సిబ్బంది నియామకం పూర్తవుతుందని వెల్లడించారు. మార్చిలో సనత్‌నగర్ ప్రజలకు అందుబాటులోకి రానుండటంతో, హైదరాబాద్ నగరానికి మరో కీలక ప్రభుత్వ వైద్య సంస్థగా ఇది నిలవనుందని అధికారులు తెలిపారు.

# వైభవంగా గద్దర్ ఫిలిం అవార్డుల ఫంక్షన్

**న భూతో న భవిష్యత్తు అన్నట్టు నిర్వహిస్తాం**

**గద్దర్ ఆలోచనలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుంది**

**ప్రపంచ ఫిల్మ్ ఇండస్ట్రీ హబ్ గా హైదరాబాద్**

**సినిమా స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన భట్టి**




**హైదరాబాద్,ఫిబ్రవరి6(నేటి ఫోకస్ న్యూస్):**
వచ్చే ఉగాది రోజున గద్దర్ ఫిలిం అవార్డుల ఫంక్షన్ కార్యక్రమాన్ని న భూతో న భవిష్యత్తు అన్న విధంగా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ నిర్వహించాలని ప్రపంచ ఫిలిం ఇండస్ట్రీ మొత్తం హైదరాబాద్ వైపు తిరిగి చూసేలా ఆ కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా అందిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం సాయంత్రం ప్రసాద్ లాబ్స్ లో గద్దర్ ఫిలిం అవార్డుల సందర్భంగా సినిమాల స్క్రీనింగ్ పక్రియ కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక మార్పు కోసం కలలను ఉపయోగించి, ప్రజల కోసం తన జీవితాన్ని ధారపోసిన మహానుభావుడు గద్దర్ అని ఆయన సేవలను డిప్యూటీ సీఎం కొనియాడారు. అందుకే ప్రజా ప్రభుత్వం ఆయన పేరిట సినిమా అవార్డులను ప్రారంభించింది ఇది రెండవ సంవత్సరం అని వివరించారు. వచ్చే ఉగాది పర్వదినం రోజు ఘనంగా గద్దర్ ఫిలిం అవార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

ద్దర్ చివరి రోజుల్లో వారితో తాను ఎక్కువ కాలం గడిపానని, వారి స్టూడియోలో అనేక ప్రయోగాత్మక పాటలు పాడారని, చివరి రోజుల్లో గద్దర్ రికార్డింగ్ స్టూడియోలో ఎక్కువ రోజులు గడిపారని డిప్యూటీ సీఎం గుర్తు చేసుకున్నారు. తెలుగు సినీ పరిశ్రమలోని అన్ని విభాగాలకు అవార్డులను ఇవ్వబోతున్నట్లు తెలిపారు. హైదరాబాద్ కేవలం తెలుగు ఇండస్ట్రీక్రే కాదు భారతదేశంలోని వివిధ భాషలకు హైదరాబాద్ కేంద్రంగా మారాలని ప్రజా ప్రభుత్వం గొప్ప సంకల్పంతో పనిచేస్తుందని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో ఉండే వాతావరణ పరిస్థితులు, నిపుణులు, శాంతి భద్రతలు దేశంలోని మరే ఇతర నగరాల్లో లేవని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో ఉన్న సానుకూల వాతావరణాన్ని ఉపయోగించుకొని హైదరాబాదును ప్రపంచ సినీ కేంద్రంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక బ్లూ ప్రింట్ తయారు చేసుకుని ముందుకు పోతుందని తెలిపారు. సినిమాల ద్వారా సామాజిక సందేశం ఇవ్వడంతో పాటు ఆర్థిక వనరులు సమకూరే అవకాశం ఉంటుందని తెలిపారు.÷లుగు సినిమా ఇండస్ట్రీ ఆస్కార్ వంటి ప్రపంచ స్థాయి అవార్డులను సాధించడం గర్వించదగిన అంశం అటువంటి అంశాలను పునాదిగా చేసుకుని హైదరాబాదును ప్రపంచ సినీ కేంద్రంగా మార్చాలని ఆలోచనల తో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని
ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. సినిమా పరిశ్రమకు అవసరమైన ఆర్థిక, సామాజిక, శాంతిభద్రతలపరంగా ఇంకా ఎటువంటి అవసరం అయినా అర్ధరాత్రి తమ ప్రజా ప్రభుత్వం తలుపు తట్టవచ్చని మీకోసం సీఎం రేవంత్ రెడ్డి సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తోపాటు తాను అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు, శాఖ మంత్రి వెంకట్ రెడ్డి గారు అందుబాటులో లేరు మీ అందరిని ప్రోత్సహించాలనేది మా అందరి ఏకైక లక్ష్యం అనే సందేశాన్ని మీ అందరికీ తెలియజేయవలసిందిగా తనకు తెలిపారని డిప్యూటీ సీఎం వివరించారు. గద్దర్ ఫిలిం అవార్డుల కార్యక్రమాన్ని ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు మనస్ఫూర్తిగా తీసుకొని బాధ్యతాయుతంగా ముందుకు వెళు_న్నారని డిప్యూటీ సీఎం అభినందించారు. సినీ కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం, సినీ కార్మికుల కోసం, సినీ రంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలు చేయాలని ఆలోచనలను సైతం దిల్ రాజు తమతో పంచుకుంటున్నారని డిప్యూటీ సీఎం వివరించారు. జూరీ చైర్మన్ మణిశర్మ తెలియని వారు సినీ రంగంలో లేరని, తరతమ బేధాలు లేకుండా, పారదర్శకంగా సినిమాలు చూడడమే కాదు నిష్పక్షపాతంగా అవార్డుల ఎంపిక కార్యక్రమాన్ని చేపట్టాలనీ చైర్మన్ తో పాటు జూరీ సభ్యులను కోరుతున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్డిసి చైర్మన్ దిల్ రాజు, స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మణిశర్మ, ఎఫ్డిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.